

## డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు | 375.00 |
| 2. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 160.00 |
| 3. | వేదమయ జీవనం | 56.00 |
| 4. | భారతీయ జీవితవిధానం | 33.00 |
| 5. | ప్రాక్టికల్ థియాసఫీ | 30.00 |
| 6. | శ్వాస ధ్యానము | 20.00 |
| 7. | నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పాలు | 18.00 |
| 8. | అనుగ్రహ మాలామంత్రము | 35.00 |
| 9. | యూనివర్సల్ మైండ్ | 100.00 |
| 10. | అమృతత్వ విద్య | 88.00 |
| 13. | స్వర్ణయుగము మాసపత్రిక పాత సంచికలు | 240.00 |
| 001. | సాయి భక్తుల జీవిత విధానం | 5.00 |
| 002. | సాయి అనుగ్రహానికి ఆచరణ సూత్రాలు | 5.00 |
| 003. | నా లక్ష్యము - నా సందేశము | 5.00 |

ప్రతులకు:
పి. సీతారాముడు, H/o. ఎస్. సత్యనారాయణరాజు, 8-3-5, ఆర్టీసీ డిపో
వెనుక రోడ్, భీమవరం - 534 203, ప.గో. జిల్లా.
ఫోన్ నెం. 08816 - 231755

# నా లక్ష్యము నా సందేశము

mission RK
SSS-Hyderabad,
Phone: 23834474



డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

నా లక్ష్యము - నా సందేశము

ఎడిటర్: పి. సీతారాముడు

శ్రీసుభాను నామ సంవత్సరం,
కార్తీక కృష్ణ విదియ, సోమవారం.
10.11.03.

వెల: రూ. 5.00

ప్రతులకు:

పి. సీతారాముడు,
H/o. ఎస్. సత్యనారాయణరాజు,
8-3-5, ఆర్టీసీ డిపో వెనుక రోడ్,
భీమవరం - 534 203, ప.గో. జిల్లా.
ఫోన్ నెం. 08816 - 231755

ఎమ్. విజయా విశ్వనాథ్,
ప్లాట్ నెం. 1, ఆంధ్రా బ్యాంక్ కాలనీ,
మలక్‌పేట,
హైదరాబాద్ - 500 036.
ఫోన్ నెం. 040 - 55821954

డి.టి.పి.:
ఇంద్ర, భీమవరం.

పబ్లిషర్స్:
విశ్వకర్మ పబ్లికేషన్స్, భీమవరం.

ప్రింటర్స్:
సాయి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, భీమవరం.



చేతనత్వ విజ్ఞాన జ్యోతి - 3

# నా లక్ష్యము - నా సందేశము

నెల్లూరు జిల్లా కాకివాయిలోని శ్రీ హంస రామ ఆశ్రమంలో
14.5.97న మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసానికి
సంక్షిప్త రూపము.

## సమర్పణ

| | | |
|---|---|---|
| 1. డా॥ కె. సుబ్బరామయ్య | భీమవరం | రూ. 1,000-00 |
| 2. శ్రీమతి కె. గీతాసాయి | ఒంగోలు | రూ. 1,000-00 |
| 3. శ్రీ ఎమ్. రామకోటేశ్వరరావు | ఒంగోలు | రూ. 1,000-00 |

శ్రీ గుళ్ళపల్లి జయప్రద, జయరామ్ దంపతులు,
హైదరాబాద్ వారి సౌజన్యంతో

ఓం .............. ఓం .............. ఓం ..............

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీగురవేనమః
అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితంయేన తస్మై శ్రీగురవేనమః

---

ప్రపంచంలో ఈనాడు ఉన్న పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని విషయాలు మీకు చాలా స్పష్టంగా కుండబద్ధలు కొట్టినట్లు చెప్తే మంచిదేమో అన్పిస్తోంది నాకు. అందులో మీ పాత్ర మీరు నిర్ణయించుకోవాల్సి వస్తుంది. మీ పాత్రతో నాకు ఎటువంటి సంబంధము లేదు.

నేను ఒక దర్శకుడ్ని మాత్రమే.

మొదట్నుంచి అది చెప్తూనే వచ్చాన్నేను. నేను ఎందులో అయినా ఇన్వాల్వ్ అయివున్నానని ఇప్పటికీ మీకు ఒక అపోహ ఉన్నట్టుందేమో.

ఎందులోనూ నేను ఇన్వాల్వ్ అయిలేను.

దేవమాత గౌతమి ట్రస్ట్‌లో కూడా నా ఇన్వాల్వ్‌మెంట్ లేదు. మీరు పిలిస్తే వస్తాను, పిలవకపోతే నేను రాను.

ఈ ట్రస్ట్‌కీ నాకు ఎటువంటి సంబంధము లేదు.

ఇది నా ట్రస్టు అనుకునే అపోహ మీకు ఉంటే, ఆ అపోహను తొలగించుకోండి. మొట్టమొదట అది అర్థం అవకపోతే మీరు నాతో కలసి పనిచేయలేరు. ఇవాళ చెప్పబోయే ఈ టేప్‌ని మీరు 5, 6 సార్లు అయినా వినండి. చాలా జాగ్రత్తగా వినండి.

⌖ కొన్ని కారణాంతరాల వల్ల 1975 జన్మాష్టమినాడు ముగ్గురు ఋషుల కార్యక్రమాన్ని ప్రపంచానికి అందజేసే బాధ్యత నా మీద పడింది.



అది నా గొప్పతనం అవునో కాదో, నా అర్హత అవునో కాదో నాకు తెలీదది. బాధ్యత ఇచ్చారు కనుక చేయటమే.

నేనేం చేస్తున్నానో, అదే మీరూ చెయ్యాలి.

నేనెంత గొప్పవాడ్ని అని మీరు ఎగరాల్సిన పనిలేదు.

నేనెంత గొప్పవాడినయితే మీకేం లాభం?

వెంకయ్యస్వామి అంటూవుండేవాడు, "మైసూర్ మహరాజా రోడ్డు మీద వెళ్తున్నాడు. నువ్వు చూశావు. నీకేమయినా లాభం అయిందా? ఆ రోజు ఇంకాస్త నీ పనులు ఆగిపోయాయేమో!"

చాలా జాగ్రత్తగా ఈనాడు చెప్తోన్నటువంటి మాటల్ని విని, ఏమి చేయదల్చుకున్నారో నిర్ణయించుకోండి. కానీ,

మీ నిర్ణయాలతో నాకు ఎట్టి సంబంధము లేదు.

ముందే చెప్తున్నాను. ఇది అహంకారం వల్లకాని, బాధవల్లకాని, మీరు చేసే పని మీద నాకు ఉన్నటువంటి చిన్నచూపు వల్లకాని, లేకపోతే మీరింకా బాగా పనిచేయగలుగుతారేమో అనికాని చెప్పటం లేదు. మీ నిర్ణయాలతో నాకే సంబంధము లేదు. అది మీ ఇష్టం.

మళ్లీ చెప్తున్నాను చాలా స్పష్టంగా, మీరు ఏ విధమైన ఖర్చులుకాని, ఏ విధమైన బాధ్యతలు కాని మీరు చేపట్టి ఉంటే, అది నా బాధ్యత కాదు.

నన్ను చూసి చేపట్టకండి.

ఇవాళ ఇక్కడ ఉన్నాను, రేపు ఉండకపోవచ్చు.

⌖ కానీ, నాకు కొన్ని లక్ష్యాలు ఉన్నాయి. నాకు కొన్ని ఆదర్శాలున్నాయి. వాటి గురించి కొన్ని జన్మల బట్టీ నేను పనిచేస్తున్నాను. ఆ లక్ష్యాలను నేను మరువలేదు. మరువను. మీరేం చేస్తారు అన్నది మీ ఇష్టం!

రామకృష్ణ మీద ప్రేమతో చేస్తే, రేపు రామకృష్ణ మీద ప్రేమ ఉండక పోతే మానేస్తారు.

లక్ష్యాల మీద ప్రేమ ఉంటే రామకృష్ణతో సంబంధంలేదు మీకు.

లక్ష్యాలు ఇంపార్టెంట్ కదా! దయచేసి రామకృష్ణను మర్చిపోండి.

మీరు రామకృష్ణ సద్గురుదేవ్ అంటారో, ఏం నినాదాలు ఇచ్చుకుంటారో నాకేం అభ్యంతరం లేదు. అది మీకు హెల్ప్ చేస్తోన్నంత వరకు, మీ ఉన్నతికి అది దోహదం చేస్తే, మీకు అది ఆనందం కలగజేస్తూ ఉంటే, నాకేం అభ్యంతరం లేదు. మీరేవైనా చేసుకోవచ్చు.

నన్ను అవతారమూర్తి అంటారా, కచ్చితంగా అనండి.

**ఎంచేతంటే,**

**నేను అవతారమూర్తికంటే చాలా చాలా గొప్పవాణ్ని.**

అంచేత మీరు నన్ను అవతారమూర్తి అనటంలో నన్ను కించపర్చటమే తప్ప, నన్నేం మీరు వృద్ధిలోకి పర్చటంలేదు.

**ఎంచేతంటే,**

మీరు నన్ను గుర్తించలేరు కనుక. మీరు గుర్తించగలమనే అపోహలో మాత్రం ఉండకండి. ఇప్పుడిప్పుడే ఎవరూ గుర్తించలేరు.

గుర్తించగలిగితే మీరు ఈ మాత్రం దగ్గరకి కూడా రాలేరు.

గుర్తించగలిగితే ఒక శ్రీకృష్ణుడో, ఒక రాముడో రెండు కిలోమీటర్లు దూరంలో ఉండి మాట్లాడుతాడు నాతో.

గుర్తించలేకపోతే దానిదేముంది, ఒక చీమైనా నెత్తికెక్కేస్తుంది.

ప్రశ్న మీరు నన్ను గుర్తించారా, గుర్తించలేదా అన్నది ఇంపార్టెంట్ కాదక్కడ. ఇంపార్టెంట్ ఏమిటంటే,

**మీరు నా లక్ష్యాలను గుర్తించారా, లేదా?**



దేని కోసం మనం ఈ గందరగోళం పడుతున్నాం?

దేని కోసం ఒక యూనివర్సిటీని తయారు చేయవలసి వచ్చింది?

దేని కోసము ఒక ట్రస్ట్ ఫార్మ్ చెయ్యాల్సి వచ్చింది అన్నది తెలిస్తే, ఆ ట్రస్టులో ఉన్న వ్యక్తులకి మేము సకాలంలో ఒక పని చేయలేకపోయాము అనేటటువంటి ఫీలింగ్ రాదు.

**ఎంచేతంటే,**

మీరు చేయగలరా ఏదైనా?

ఇంకా ఆ భావన ఎందుకుంది మీలో?

సకాలంలో మీరు చేస్తే, గొప్ప మీదా? సకాలంలో మీరు చేయలేక పోతే మాత్రం ఆ తలనొప్పి అంతా గురువుదా? ఇది అన్యాయం కదా!

మీరు చేయగలిగిందేదో అంతే చేయగలరు. అంతకంటే చేయలేరు.

**మరి మిమ్మల్ని తిట్టటం ఎందుకు?**

అవగాహనా లోపం ఉంది కనుక,

ప్రేమరాహిత్యం ఉంది కనుక,

కలిసి మెలిసి పనిచేయలేకపోతున్నారు కనుక.

కలిసి మెలిసి పనిచేసి ఉంటే, నేను చెప్పిన అనేక కార్యక్రమాలు సకాలంలో అయిపోతాయి. కాని కొంతమంది వ్యక్తుల అహంకారము,

"మేమే చెయ్యాలి కాబోలు, ఆ పని మిగతావాళ్ళకి చెప్తే సక్రమంగా అవదు" అనే మూర్ఖత్వంలో ఆ పని జరక్కుండా చూసుకున్నారు వాళ్ళు.

కానీ అది కూడా తప్పు నాదే. నా ముందే వాళ్ళా నిర్ణయం తీసుకుంటే నేను నోరు మూసుకుని ఊరుకున్నాను. అప్పటికీ రెండు, మూడు సార్లు వాళ్ళతో చెప్పాన్నేను, అలా చేస్తే అది టైముకు అవదు అని.

హాస్యంగా అయినా నా నోటిలోంచి ఏదైనా ఒక మాట వస్తే, కాస్త సీరియస్గా తీసుకోండి. దానికి చాలా విలువ ఉంటుంది.

అంటే నాతోనే అనిపిస్తారు వాళ్ళు పర్వాలేదులే అని. నా సొమ్మేం పోయింది, మీరందరు మానెయ్యండి, పర్వాలేదు లే అంటున్నాగా ఇప్పుడు.

కానీ మీరు చేయదల్చుకుంటే అవగాహనతో చేసుకోండి, కలిసి మెలసి పనిచేయటం నేర్చుకోండి. ఏవి చెయ్యాలో, ఏది ఎప్పుడు జరగాలో, ఇద్దరు, ముగ్గురుకే కాదు, అందరికీ విస్తృతంగా తెలియాలి.

1980 నుంచి నేను పనిచేస్తున్నాను. 1980 నుంచి చాలా మంది నాతో కలసి మెలసి ఉన్నారు.

తామరాకు మీద నీటిబొట్టు అంటే ఏమిటో ఇప్పుడిప్పుడే నాకు
చాలా బాగా అర్థమవుతోంది.

80 నుంచి నాతో కలసి మెలసి ఉన్నా, వాళ్ళు తామరాకు మీద నీటి బొట్టుల్లాగే ఉన్నారు. నాతో ఏ మాత్రమూ కలిసిలేరు వాళ్ళు.

క్రొత్తగా వచ్చినటువంటి వాళ్ళ ప్రేమ, ఆప్యాయత నన్ను ముంచెత్తి వేస్తోన్నా, ఈ పాతకాలం వాళ్ళ వల్ల వాళ్ళు దగ్గరకి రాలేకపోతున్నారు. వీళ్ళు దూరం వెళ్ళరు. వీళ్ళను దూరమూ వెళ్ళమనను, వాళ్ళను దగ్గరికీ రమ్మనను. అవగాహన చేసుకోండి అంటున్నాను. ఇది తిట్టడం కాదిది.

ఒక ఆధ్యాత్మిక సంస్థలో కూడా ఎందుకు ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి అన్నది మీరు కాస్త మననం చేసుకుని, ఎక్కడ మీరు తప్పు చేసుకుంటున్నారు అనేది లీడర్స్ చూసుకోండి.

"లీడర్‌షిప్ వదులుకుంటామండి అయితే!"

గంగలో దిగండి!

వదులుకుంటే ఏమవుతారు? ఇంకాస్త గంగలో దిగుతారు. వచ్చినటువంటి అవకాశాన్ని పోగొట్టుకుని మీరు ప్రక్కకి వెళ్ళి ఎవర్నిట ఉద్ధరించేది? నన్ను ఉద్ధరిస్తున్నానరని మాత్రం అనుకోకండి.

మీరు కాదు నన్ను ఉద్ధరించేది, నేను మిమ్మల్ని ఉద్ధరించేది.



అంచేత మీరు ఉద్ధరింపబడాలని అనుకుంటే, దగ్గరకి రావటానికి ట్రై చేయండి.

✧ దగ్గరికి రావటానికి ట్రై చేయటం అంటే నన్ను శాసించటం కాదు.
మీరు పిచ్చిపిచ్చిగా ఆలోచించకండి.

ప్రకృతే నన్ను శాసించలేదు. మీరేం శాసిస్తారు?
ఆ భగవంతుడే నన్ను శాసించలేడు. మీరేం శాసిస్తారు నన్ను?
పిచ్చివాళ్ళు, అమాయకులు, ఏం చేయలేరు మీరు!

నేను ఉత్తినే నటిస్తాను కనుక
మీరు నన్ను శాసించాను అనుకుంటారంతే.

కానీ కోల్పోతారు మీరు. చాలా చాలా కోల్పోతారు.

నేను ఎప్పుడు స్నానం చెయ్యాలి, ఎలా స్నానం చెయ్యాలి, ఎలా తుమ్మాలి, ఎలా దగ్గాలి అని నాకు నేర్పేటటువంటి అద్భుతమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నాకు చాలా ఆనందంగా ఉంది. కానీ అన్‌ఫార్చునేట్ ఏమిటంటే, మీరు దగ్గమన్నప్పుడు నేను దగ్గలేను. వచ్చిన గొడవ అది.

✧ అసలు ఇంత చిన్న పిల్లల మనస్తత్వం ఉన్నవాళ్ళు,
మేం భగవద్భక్తులం అని ఎందుకు చెప్పుకుంటారయ్యా అని?
నమ్మమంటారా నన్ను మీరు భగవద్భక్తులు అని?

నేను స్పష్టంగా చెప్తే బాధేస్తుంది మీకు. స్పష్టంగా చెప్పకపోతే పిచ్చి ముదురుతోంది. మరేం చెయ్యాలి? ఆపరేషన్ చేయటం బెస్ట్ అనిపించింది నాకు. కోసిపారేస్తే కేన్సర్‌ని, ఇటో, అటో తేలిపోతుంది.

కొంచెం మీ జీవితాలు మీరు చూసుకోండి. మీ జీవితాలను ముగ్గురు ఋషుల స్థాయికి ఎదిగించటానికి ట్రై చేయండి. ఉండవు ఆ స్థాయిలో, గాభరా పడకండి. నిజంగా మనం ఆ స్థాయిలో ఉంటే, ఇలా ఎందుకు పుడతాం? ఋషులుగానే పుట్టివుండేవాళ్ళం.

"నేను చేయలేను మాస్టారు, నాకు అర్హత లేదు మాస్టారు!"

లేదయ్యా, నీకు అర్హత లేదు కనుకే ఈ లెక్చర్ అంతాను. మీకు అర్హత ఉంటే, మీరు మైక్ ముందు కూర్చునేవారు, నేను అక్కడ కూర్చుని వినేవాడ్ని. కదా! అంచేత మీకు అర్హత లేదు.

మరి అర్హత కావాలంటే ఏం చెయ్యాలో,

అది ఎందుకు చేయలేకపోతున్నారు మీరు?

మూడు కార్యక్రమాలు నెత్తి మీద వేసుకుని వచ్చాను అని చెప్పాను కదా! ఆ ఋషుల పేర్లు కూడా చెప్పేస్తున్నాను.

అగస్త్యుడు,

దూర్వాసుడు,

కణ్వుడు.

ఈ ముగ్గురు ఋషుల యొక్క కార్యక్రమాన్ని నేను ఏ విధంగా చేసుకుంటాను, ఎలా చేసుకుంటాను, మీకు తెలియవు. తెలియనప్పుడు మీరేం మాట్లాడకండి.

పీకమన్నది పీకటమే, నాటమన్నది నాటడమే.

ఎప్పుడు ఏది చేయమంటే, అది చెయ్యండి.

✧ చేస్తోన్నప్పుడు మీ చేతులు నొప్పెడితే అడగండి, ఆ బాధ తీస్తాను.

ఈ పనులు చేయటానికి మీ కుటుంబ పరిస్థితులు అనువుగా లేకపోతే నాకు చెప్పండి, వాటిని అనువుగా చేసేటటువంటి బాధ్యత నాది.

ఈ పనులన్నీ చేస్తోన్నప్పుడు ప్రకృతి మీకు సహకరించటంలేదా? ఎప్పుడు సహకరించలేదో నాకు చెప్పండి! నాకు తెలియకుండా అలాంటిది ఏదైనా జరిగుంటే ఎప్పుడైనా, చెప్పండి, సవరిస్తాను దాన్ని.

నేను అడిగింది ప్రకృతి మీకు ఎక్కడ సహకరించలేదు అని. డబ్బు గురించి నాకు తెలియదు. డబ్బు సంబంధం నాకు అనవసరం.



**నేను మీకు మొట్టమొదటి సారే వార్నింగ్ ఇచ్చాను,**

మీ దగ్గర ఎంత డబ్బు ఉందో, దానితోనే కార్యక్రమాలు చెయ్యండి.

తట్ట ఎత్తబోతోన్నప్పుడు మీ చేతిలో ఉన్న డబ్బు అయిపోతే,

ఆ తట్ట అక్కడ వదిలేసి వెళ్ళిపోండి.

ఎన్నిసార్లు ఈ మాట చెప్పలేదు నేను?

ఎందుకు అది పాటించటంలేదు మీరు?

మీరు ఎందుకు పెద్ద పెద్ద ప్రాజెక్ట్‌కి వెళతారు?

మీ మీద ఆశపడి, మీరేదో చేస్తారని చెప్పి ఆ ఋషుల కార్యక్రమాల్ని నేను నెత్తి మీద వేసుకోలేదు. నాకు ఇష్టపడి నెత్తి మీద వేసుకున్నాను. అది నేను పూర్తిచేసేది పూర్తిచేసేదే.

"మీ ద్వారా అవుతుందేమో!"

అవ్వకపోతే ఏంటట, ఇంకొకళ్ళ ద్వారా అవుతుంది. మీరేం కంగారు పడిపోవక్కర్లేదు. మీ ద్వారా అవుతుందని, అవదని నేనేమీ అనుకోను. కానీ,

**నిరంతరం మీరు తప్పు ఎక్కడ చేస్తారంటే,**

లేనిపోని బాధ్యతలు డబ్బుతో కూడినవి నెత్తి మీద వేసుకుంటారు. చెప్పిన పనుల్లో చేయగలిగినంత చెయ్యండి. చేయలేనిది ఆపేయొచ్చుకదా!

ఆ డబ్బు ఎలా వస్తుందో నేను చూసుకుంటాను కదా!

చేసే మనుష్యులు ఎలా వస్తారో నేను చూసుకుంటాను కదా!

లేనిపోని చెత్తని ఎందుకు మీరు మీ నెత్తి మీద వేసుకుంటారు?

చేతకాని వాళ్ళు చుట్టూరా ఉంటే, చేతొచ్చినవాళ్ళు దగ్గరకి రారు.

నా అనుభవమే నేను చెప్తున్నాను కదా! మీరు ఇంకొకళ్ళను ఎలా దగ్గరకి రానివ్వటంలేదో, ప్రకృతిలో కూడా అంతే. సింపుల్ నియమం అది. ముందు అది కరెక్ట్ చెయ్యండి. పిచ్చివాళ్ళలాగ ముందుకు పరిగెట్టకండి. ముందు అది నేర్చుకోండి.

కాలం ఆ ప్రెసిడెంట్ భవన్‌లో ఉంటారు. మరి ఎవరు గొప్పవాళ్ళో మీరు ఆలోచించుకోండి. అంచేత ఎక్కడో ఏదో చేసుకుంటూ మీరు ఏదో చాలా గొప్పవాళ్ళం అయిపోయాం అనుకోకుండా ఇక చేయబోయేటటువంటి కార్యక్రమాలు కాస్త జాగ్రత్తగా ఆలోచించి నిర్ధారణ చేసుకోండి.

ఇక్కడ, కాకివాయిలో 5 రకాలైన కార్యక్రమాల్ని డెవలప్ చేయవలసి ఉన్నది. ఒకటేమిటంటే, నవనాథ పీఠము అని ఒక పీఠం ఉంది. ఆ దత్త సాంప్రదాయం ఈనాడు పూర్తిగా మరుగున పడిపోయింది. దత్త సాంప్ర దాయానికి ఇంకొక పేరు గురు సాంప్రదాయం.

గురువుకంటే భగవంతుడికి ఎక్కువ విలువ ఇవ్వటం మొదలెట్టాం మనం. అలా కాకుండా గురువుకి ఎక్కువ విలువ ఇవ్వటం నేర్పేటటువంటి సాంప్రదాయం మళ్ళీ మనం స్టార్ట్ చెయ్యవలసినటువంటి బాధ్యత ఉంది.

దానికి నాందిగా నాథ్ సాంప్రదాయానికి, గురు సాంప్రదాయానికి సంబంధించినటువంటి ముగ్గురు వ్యక్తులు సొరకాయల స్వామి, శిరిడీ సాయి, వెంకయ్యస్వామికి ఇక్కడ గుడి కడదాము అనుకున్నాం. దీనికి ఎవరు ఎంత సహకరిస్తారో, సహకరించండి.

ఎలా పూర్తిజేస్తారు దాన్ని, ఏ విధంగా పూర్తిజేస్తారు, దానికి సంబంధించిన డబ్బులు వసూళ్ళు వస్తున్నాయా, లేదా, నాకు తెలీదు. చేయలేకపోతే మానేయండి. స్పష్టంగా చెప్తున్నాను, నేను మిమ్మల్ని అడుక్కోవటం లేదు. అడుక్కోవటం నాకు చేతకాదు. నేను చేయవలసింది ఏదో, నేను చేసుకుంటాను.

మీకు ఇక్కడ చేయటం చేతకాకపోతే, ఆఫ్రికన్ అడవుల్లో జరుగు తుందది. నాకేంటి, ఎక్కడైనా చేస్తాను. నేను ఇక్కడే ఉంటాను అనుకోకండి మీరు. మీ ద్వారా అవుతుంది అనుకుంటే, చెయ్యండి. అవదూ అనుకుంటే, మానెయ్యండి. ఏంటిట? అది మీరు నేర్చుకోండి. ఇది చెప్పటం అయిపోగానే నేను ప్రక్కకెళ్ళిపోతాను. మీరు నిర్ణయించుకోండి.



కానీ, చెయ్యవలసినటువంటి కార్యక్రమాలు, నేను చేసేవేంటో మీకు ముందే చెప్పేస్తున్నాను. నవనాథ పీఠము భూమి మీద కచ్చితంగా ఆవిర్భవించి తీరుతుంది. సప్తఋషులు సశరీరముగా భూమి మీద తిరుగుతారు. భూమి మీద తిరుగుతోన్నప్పుడు ఈ ఋషులు దగ్గరకి ఎవరు పడితే వాళ్ళు వెళ్ళటానికి వీల్లేదు.

వాళ్ళకి మీరు దగ్గరవ్వాలి అనుకుంటే ఏం చెయ్యాలి అనేది మీరు ఆలోచించుకోండి. మీరు ఏ మార్గాన వెళతారో, ఎవరి రికమెండేషన్ తెచ్చు కుంటారో నాకు తెలీదు. కానీ వాళ్ళు మళ్ళీ తిరిగి భూమి మీద వాళ్ళ వాళ్ళ ఆశ్రమాలు స్థాపించటానికి కావలసినటువంటి ప్రయత్నము నేను గత 5 సంవత్సరాలుగా చేస్తున్నాను. చేయటమే కాకుండా, ఈ ముగ్గురు ఋషులు బ్రహ్మానందపడి, "మేము కూడా నీతో చేతులు కలుపుతాం. నువ్వొక్కడివే ఎందుకు కష్టపడతావ్" అని చేతులు కలిపారు.

మరి ఆ ఋషులను మీరు ఇక్కడకు ఆహ్వానించుకుంటారో, నాతో పాటు వాళ్ళను ఇంకో చోటకి మీరు పంపేసుకుంటారో, మీ ఇష్టం అది.

❋ రిపీటెడ్‌గా చెప్తున్నానుకదా, నేనేదో జాగాల్ని చూసో, స్థలం చూసో, మనుష్యుల్ని చూసో, డబ్బు చూసో డాన్స్ చేస్తాను అని మీరు అలాంటి అపోహలో ఏం ఉండకండి.

ఐ జస్ట్ డోన్ట్ కేర్.

ప్రేమ ఉందా మీ దగ్గర, రండి నా దగ్గరకి!
అభిమానం ఉందా మీ దగ్గర, రండి నా దగ్గరకి!
మీ వయసుతో నాకు నిమిత్తం లేదు,
మీ ఎలిజిబిలిటీతో నాకు నిమిత్తం లేదు.

❋ ముందు ప్రేమ అనేటటువంటి బంగారం కనుక మీ దగ్గర ఉంటే, ఆ బంగారాన్ని నేను కచ్చితంగా మలుచుకోగలుగుతాను. అహంకారం ఉంటే, నేను కాదు కదా, ఆ భగవంతుడే ఏమీ చేయలేడు.

**నేను చేపట్టే రెండో కార్యక్రమం ఏమిటంటే,**

సహ్యాద్రి పర్వతాలలో పిలిచేవాడు లేక అనామకుడిగా, ఎవరూ గుర్తించనటువంటి ఒక భిక్షగాడుగా దత్తాత్రేయస్వామి తిరుగుతున్నాడు. ఒక్కడు ఆయన్ని పట్టించుకునే నాథుడు లేడు. మీకే తెలుసుకదా, ఓ మూడు సంవత్సరాలు క్రిందట మీకెవరికైనా తెలుసా దత్తాత్రేయస్వామి ఎవరో?

❀ అనామకుడిగా తిరుగుతోన్నటువంటి ఆ దత్తాత్రేయస్వామిని కలుసుకున్నప్పుడు ఒకమాటే చెప్పాను,

"భారతజాతి అంతరించి పోలేదు.

భారతీయ ఆత్మ మీద ఎన్ని విదేశీ ముసుగులున్నా,
ఆ ముసుగులు ఎక్కువ సేపు భారతజాతి యొక్క సొంత ఔన్నత్యాన్ని మర్చిపోనివ్వవు అనే నమ్మకం నాకుంది.

నువ్వు ఎన్ని వేషాలు వేసుకున్నా, పిశాచంలాంటి వేషం వేసుకున్నా, ఉన్మత్తుడిలాంటి వేషం వేసుకున్నా, బాలుడిలాంటి వేషం వేసుకున్నా, నీ యొక్క జ్ఞానసాగరాన్ని భారతదేశపు ఆత్మ గుర్తించగలదు".

దానిని గుర్తించటానికి కావలసిన కొన్ని సాధనలు ఉన్నాయి, కొన్ని మంత్రాలు ఉన్నాయి, కొన్ని తంత్రాలు ఉన్నాయి. మీకు ఆ 18 ముఖ్యమైన సూత్రాలను ఆల్‌రెడీ నేను అందజేశాను. అవి చాలు ఆ సహ్యాద్రి పర్వతంలో తిరుగుతోన్నటువంటి ఆ దత్తప్రభువుని మీ ఇంటి ముందు లాక్కొచ్చి కట్టి పడేసుకోవటానికి. కర్మకాండ చేస్తే కాదు, భావనతో చేస్తే.

మీ మనస్సుని, మీ వాక్కుని, మీ ఆచరణను కనుక మీరు ఇచ్చేస్తే, మీ ఇల్లు విడిచి ఎక్కడికీ పోలేడాయన. నాది గ్యారంటీ దానికి. మీరు సమర్పణ చేసి చూడండి ఏమవుతుందో! మరి మీకు ఆ దమ్ము ఉందా? నేను డబ్బులు అడగటం లేదు.

**నేను చెప్పాను,**

కాగితం ముక్కలతోనే ఇక్కడ ఆశ్రమం కడతానని.



డబ్బుతో మీరు దత్తాత్రేయుడ్ని కొనాలని చూస్తే మీరు పిచ్చివాళ్ళు. ఆయనకు కావలసినటువంటి వాతావరణం ఇక్కడ నిర్మితం చెయ్యండి. వాతావరణం నిర్మితం చెయ్యటానికి డబ్బు అక్కర్లేదు.

అసలు ఇక్కడ మీరు ఈ వంటకాలు అవీ ఏమీ పెట్టుకోవక్కర్లేదు. మూడు రోజులపాటు ఇక్కడ కూర్చుందాం మనం. మంచినీళ్ళే త్రాగుదాం. ఆ దత్తనామాన్ని, ఆ భగవంతుడు యొక్క నామాన్ని మూడు రోజులపాటు మంచినీళ్ళు త్రాగి చేయలేని దుస్థితిలో ఉన్నాము అని నేను అనుకోవటం లేదు. చాలు. వాళ్ళొచ్చినా చాలు ఇక్కడ. ఆ దత్తాత్రేయుడు యొక్క శక్తిని ఇక్కడ మనం దింపేసుకుంటాం.

మీరు ఎవరు వచ్చినా, రాకపోయినా నేను ఒక్కడ్నే దింపుకుంటాను. మీరు ఎవ్వరూ ఇక్కడ ఉండాల్సిన పని లేదు. వస్తే అది మీకు లాభంకాని, నాకు లాభంకాదు. నాకు నష్టమే.

రాబోయే 5 సంవత్సరాలు లోపల అనేక దేవతా గుడులు, అనేక మతాలు ప్రపంచంలో ఉండవు. అనేక మతాలకి సంబంధించినటువంటి వాళ్ళు ఆ మతాన్ని వాళ్ళు మ్యూజియం మతంగానే చూస్తారు. ఆ మతానికి అనుయాయులుగా వాళ్ళు ఉండరు. వీళ్ళు అందరూ కూడా దత్తాత్రేయుని యొక్క శిష్యులు అని అనలేమేమో, భక్తులుగా మారతారు. రాబోయే 5 ఏళ్ళలో అలాంటి కేంద్రాన్ని నేను స్థాపించబోతున్నాను.

ఎక్కడ? నాకు తెలీదు. ఇక్కడ స్థాపిస్తే మీ అదృష్టం. ఇక్కడ స్థాపించకపోయినా దాన్ని స్థాపించేది నేనే. ఎక్కడ అనుకూలత ఉంటే అక్కడ స్థాపిస్తాను.

ఇక్కడెక్కడా అనుకూలత లేకపోతే, డెరెక్ట్‌గా నందనవనానికి వెళతాను. అక్కడ వాళ్ళ చెవులు మెలిపెట్టి మరీ అడిగే హక్కు నాకు ఉంది, అవకాశమూ నాకు ఉంది. అది మీకు తెలియదు. కాని అక్కడి వాళ్ళకి కూడా కొన్ని చిలిపి కోరికలు ఉంటూ ఉంటాయి. "నువ్వు అది చేయగలవేమో చూస్తాను!"

చేయగలననే అనుకుంటాను నేను ఇప్పటికి కూడా. నందనవనానికి వెళ్ళి వాళ్ళ సహాయము అడగాల్సినటువంటి దుస్థితి నాకు రాదనే అనుకుంటాను. కానీ నాకేం అహంకారం లేదు. ఒకవేళ నాకు ఎవరి సహాయము లభించకపోతే, మీకంటే చాలా గొప్పవాళ్ళు వాళ్ళు. వాళ్ళ సహాయం నాకు ఎప్పుడు అడిగితే అప్పుడు లభిస్తుంది. ఆ సహాయం తీసుకుంటాను నేను. కాని, ఆ దత్తపీఠాన్ని, గురుదత్తాత్రేయ పరంపరను తిరిగి భూమి మీదకి ఒక మహత్తరమైనటువంటి ధారగా ఈ 5 ఏళ్ళల్లో మీరు చూడబోతున్నారు.

ఇక్కడవుతుందా, మీ ఇష్టం. ఋషి పంచమినాడు, శంకర జయంతి నాడు అది స్టార్ట్ చేద్దామని నా కోరిక. కుదర్లేదు. కానీ మీరు కంగారు పడకండి. తిట్టటానికి నేను చెప్పటంలేదు. మాయ! ప్రకృతిలో ఉన్న ఆ అడ్డంకులు ఎంత ఘోరంగా ఉన్నాయో! మీలాంటి వాళ్ళు ఇంత మంది జేరినా కూడా దాన్ని లాగలేకపోతున్నారు.

**దానికి కారణం ఏమిటి?**

ఎవరు వచ్చినా కూడా మీ గ్రూప్‌లో మీరు జీవిస్తున్నారు.

మీరు చూస్తున్నారో లేదో, అమలాపురం దగ్గర్నుంచి వచ్చిన వాళ్ళు, వాళ్ళిద్దరే మాట్లాడుకుంటున్నారు. క్రొత్తవాళ్ళతో మాట్లాడుకోవాలి, క్రొత్తవాళ్ళతో స్నేహం చేసుకోవాలి, క్రొత్తవాళ్ళతో తరచూ మనం వెళ్ళాలి అనే భావన రావటం లేదు. ఎవరి లోకంలో వాళ్ళుంటున్నారు వాళ్ళు. నేనేం చేసేది? నేను వచ్చి కూర్చుని మిమ్మల్ని పరిచయం చెయ్యాలి, ఇది మీరు నేర్చుకోవాలి అని చెప్తే, చెప్పినా, చెప్పకపోయినా ఒకటే అది.

**నేను చేయబోయే మూడో పని,**

త్రిముఖీ గాయత్రిమాత యొక్క నిలబడి ఉండే ప్రతిమ.

నాకు తెలుసున్నంత వరకు అది ప్రపంచంలో ఎక్కడా లేదు. త్రిముఖీ గాయత్రి అనేటటువంటి కాన్సెప్ట్ అయితే ఉందికాని, గాయత్రీ మాతకి మూడు ముఖాలు ఉంటాయి అని కాని, దత్తాత్రేయస్వామి యొక్క శక్తికి



గాయత్రీ శక్తిని జోడింపబడటం అనికాని, ఆ అవగాహన ఎవరికీ లేదు. కానీ అది మరి దత్త మంత్రంలోనే ఉంది.

ఓం దత్తాత్రేయాయ విద్మహే
గాయత్రీశాయ ధీమహి
తన్నో గురు ప్రచోదయాత్

ఆ మంత్రానికి అభినవ రూపకల్పన చేయటానికి నేను ప్రయత్నం చేశాను. ఆ త్రిముఖీ గాయత్రి యొక్క సాధనా విధానాన్ని కూడా ప్రపంచానికి అందించవలసినటువంటి బాధ్యత నా మీదే ఉంది. ఎంచేతంటే, నేను మొదలెట్టాను కనుక. అదీ చేస్తాను ఈ 5 ఏళ్ళల్లో.

* కానీ 5 ఏళ్ళల్లో నేను చేసేటటువంటి ఈ పనికి కచ్చితంగా ఇంకో రెండు మూడేళ్ళు పోతే విపరీతమైనటువంటి మానవ సహాయం లభిస్తుంది. మీకు డౌట్ ఉందేమోకాని, నాకు డౌట్ లేదు.

కానీ, కొన్ని వందల జన్మల నుంచీ మీరు నాతో సహకరిస్తూ వచ్చారు. మీరే, మీ కుటుంబాలు. ఆ సహకరించినటువంటి వ్యక్తులకి మొదటి ఛాన్స్ ఇవ్వటం అనేది గురువు యొక్క బాధ్యత. మీకు తెలిసినా, తెలియకపోయినా, మొదటి ఛాన్స్ మీకే ఇవ్వబడింది.

ఆ ఛాన్స్ మీరు ఉపయోగించుకుంటారా, ఉపయోగించుకోండి.
అహంకారంతో నేను చేయలేను అని వదిలేసుకుంటారా, మీ ఇష్టం!

కానీ, మీరు వదిలేసుకున్నా, వదిలేసుకోకపోయినా, నా పని నేను ఏకధాటిగా చేసుకుంటూ వెళ్ళటం అన్నది గత 20 ఏళ్ళల్లో మీరు చూస్తూనే ఉన్నారు. మీరేమీ నాకు సహకరించలేదు ఇంత వరకు. మీరు అడ్డుతగుల్తూనే ఉన్నారు ఏదో పేరుతో, మీ అహంకారం పేరుతోనో, మీ ప్రేమ పేరుతోనో.

ఇప్పటికైనా నాకు అడ్డు తగలకుండా, ప్రేమగా, ఎలాగూ మీరు ఒక ట్రస్ట్‌గా ఫార్మ్ అయివున్నారు. ఆ ట్రస్ట్ పేరు మీద ఈ కార్యక్రమాలు చేయవలసినటువంటి కర్మ సంబంధమైనటువంటి బాధ్యత నా మీద ఉంది.

ఓపెన్‌గానే చెప్తున్నాను,

కార్మికమైన బంధమే. కానీ, కర్మసంబంధంతో ఉన్నటువంటి బంధాన్ని చాలా తేలిగ్గా విరగ్గొట్టేసుకోవచ్చు. చాలా సింపుల్. మీకు తెలీదు అది ఎంత ఈజీయో. అది అంత ఈజీయే కనుక నా వైపు నుంచి నేను ఏమీ అడుగువేయటం లేదు. మీ మీదకి వదుల్తున్నాను.

మీరు నాతో సహకరించి ముందుకు వచ్చి ప్రపంచానికే దిశానిర్దేశు లవుతారా, లేక "వీళ్ళకు అవకాశం వచ్చింది, పాపం ఉపయోగించుకోలేక పోయారు" అని సానుభూతి చూపించుకుంటారో మీ ఇష్టం! అంచేత,

గురుసాంప్రదాయం యొక్క పునర్ ఆవిర్భీకరణ.

గురుశక్తికి, త్రిముఖీ గాయత్రీకి మధ్య ఉన్న సాధనా రహస్యాలు.

హిమాలయాలలో ఉన్నటువంటి నందనవనము, ప్రపంచంలో ఉన్నటువంటి కొన్ని దివ్యక్షేత్రాల వలె, ఏ విధమైనటువంటి మాలిన్యమూ లేనటువంటి స్థితిలో ఉన్నటువంటి ఈ కాకివాయి "శ్రీ హంస రామ ఆశ్రమం" కూడా ఒక దివ్యక్షేత్రంగా మీరందరూ సహకరిస్తే మారుతుంది.

దివ్యక్షేత్రంగా మారినవన్నీ కూడా మొదట అరణ్యాలే. పుట్టపర్తినే తీసుకోండి మీరు. ఏం ఉండేది ముందు పుట్టపర్తిలో? నాలుగు ఇళ్ళు ఉండేవి, సత్యసాయి ఉండేవాడు. ఇప్పుడు? మాలపల్లి శిరిడీ. ఇప్పుడు? దక్షిణేశ్వరం ఒకప్పుడు, ఇప్పుడు? అంచేత దీనిని మారనిస్తారా ఆ స్థితికి? మీ చేతుల మీద ఉంది. నేను ముందే చెప్తున్నాను.

✻ ఇలాంటి గురువు ఎప్పుడూ మీ అనుభవంలోకి వచ్చుండడు.
వీడు గురువూ కాదు, శిష్యుడూ కాదు.
స్నేహితుడూ కాదు, సన్నిహితుడూ కాదు. వీడు ఎవడో!
నిజం చెప్పాలంటే, నిజమైన అనామకుడు.
మీరు నాకేం పేరు పెట్టలేరు. కానీ మీ ఆప్యాయత పేరు పెట్టుకో నిస్తుంది. ఆ ఆప్యాయత పోగొట్టుకోకండి.



- మీరు ఏ దృష్టితో నన్ను ప్రేమించినా అదే రివర్స్ గేర్‌లో ఆపోజిట్‌గా అంత ప్రేమా నా నుంచి మీరు పొందగలరు.

  దానికి మీరు ఈ కార్యక్రమాలు చేస్తేనే మీకీ ప్రేమ వస్తుంది అని మాత్రం భ్రమలో ఉండకండి.

  కేవలము పూర్తి విశ్వాసంతో మానసికంగా నన్ను ప్రేమించగలిగితే, మీ ఇళ్ళల్లో కూడా నేను లభిస్తాను. దాని కోసం మీరు కాకివాయికీ రావక్కర్లేదు, ఈ కార్యక్రమాలు అవీ చేపట్టక్కర్లేదు.

కానీ, ఏ మూడు కార్యక్రమాలు నేను చేపట్టదల్చుకున్నానో నేను చాలా స్పష్టంగా చెప్పాను. వాటిని చేసి తీరుతాను.

- నవనాథ పీఠము, ముగ్గురు గురువులు, వీటి ద్వారా సప్తఋషుల ఆవిర్భావము.
- దత్త సాంప్రదాయం యొక్క సాధనాత్మకమైనటువంటి ఆవిర్భావము. ఇంత వరకు దత్తసాంప్రదాయం వస్తూనే ఉంది ప్రపంచంలో. శిరిడీ సాయిబాబా, అక్కల్‌కోట్ మహరాజ్, సత్యసాయిబాబా, గణపతి సచ్చిదానంద స్వామి, వీళ్ళందరూ కూడా దత్త సాంప్రదాయం వ్యక్తులే. కానీ దత్త సాంప్రదాయాన్ని ఒక సాధనా విధానంగా, ఏ వ్యక్తి అయినా కూడా ఆ దత్తుడ్ని తన వాడిగా చేసుకునే విధానం డెవలప్ చేయటం.
- ఆ దత్తుడికి ఆధారమైనటువంటి త్రిముఖీ గాయత్రి యొక్క శక్తిని మళ్ళీ తిరిగి కలపటం.

ఇవి మెయిన్. ఇవి కాకుండా ఇంకా చాలా ఉన్నాయి. ఉదాహరణకి వేదాలు ఉన్నాయి, సూర్యకిరణ విజ్ఞానం ఉంది. కానీ ఇందులో మీరు ఎంత వరకు, ఏవిధంగా సహకరిస్తారు అనేది కొంచెం చర్చించుకుని, సాధనా త్మకంగా గురువుకి సమర్పణ చేసుకోవాలనే భావన ఉన్నవాళ్ళు ఎవరైనా ఉంటే, ఒక 20 నిమిషాలు తరవాత నా దగ్గరికి వచ్చేయండి.

**ట్రస్టు వాళ్ళకు నేను చెప్పేది ఏమిటంటే,**

ధనమూలముగా మీరు ఇబ్బంది పడకండి. అప్పులపాలు కాకండి. డబ్బు లేకపోతే, డబ్బు ఎక్కడి వరకూ వచ్చినదో అక్కడి వరకే పని చెయ్యండి.

రేపు డబ్బు రాబోతోంది అని పని చెయ్యకండి.

డబ్బు లేదు ఆపేస్తాం, ఏంటిట! పూర్తి కానటువంటి బిల్డింగ్స్ చాలా ఉన్నాయి గవర్నమెంట్ వాళ్ళవి. దాంట్లో ఇదొకటి.

**మీకు డబ్బు ఎక్కడ్నుంచి వస్తుంది?**

ఒక విధానం చెప్పాను నేను. కొంచెం మీరు కష్టపడగలిగితే, మన పరివార్ వాళ్ళలోనే 1000 మందిని పట్టుకోండి. 1000 మంది మన పరివారంలో లేరు అనుకునేటటువంటి మాట నాకు చెప్పకండి. ఉన్నారు. ఏం చేసినా వాళ్ళకు చెప్పటంచేసుకుంటే, మీకు డబ్బుకు ఇబ్బంది రాదు. ఇంక హాయిగా చెయ్యండి.

ఈ 5 ఏళ్ళల్లో ఆ గురువుల్ని మనం క్రిందకి దింపుకుని, ఈ క్షేత్రంలోనే వాళ్ళకి వసతి కల్పించగలమేమో! మీ మనస్సుల్లో పరిపూర్ణమైన ప్రేమ, అనురాగం ఉంటే, ఆ గురువులందరూ ఈ ఏరియాలోనే కాపురం ఉండేటట్టు చేసే బాధ్యత నాది.

కానీ మీలో ప్రేమను నేను నింపలేను.

మీరు మార్చుకోవాలి మీ అలవాట్లను. మీరు అది చేసుకోగలిగితే, ఆ ఏడుగురు ఋషులూ ఇక్కడే కాపురం ఉంటారు అన్నదానికి గ్యారంటీ నేను. ఏడుగురు ఒకేచోట ఉండటం అలవాటు వాళ్ళకి. దానికి తగిన వాతావరణం ఎవరైనా క్రియేట్ చేయగలిగితే దిగుతారు వాళ్ళు.

కానీ మనకి ఎలా ఆశ ఉంటుందో, మనకంటే శక్తివంతులకి కూడా ఆ సప్తఋషులు వాళ్ళ దగ్గరే ఉండాలని ఆశ ఉంటుంది. ఈ విషయంలో నందనవనంలో ఉన్న మహాత్ములతో నేను పోటీపడ్డాను. వాళ్ళు ఒక ఛాన్స్



ఇచ్చారు. జూన్ 4, 1998 లోపల నువ్వు చూసుకోగలిగితే స్థలాన్ని, మేం అడ్డురాము. 98 లోపల నువ్వు స్థలాన్ని చూపించుకోలేకపోతే, నువ్వో నేనో తేల్చుకుందాం అన్నారు వాళ్ళు. చాలా సార్లు చెప్తుంటాను నేను మనకు దగ్గరగా ఉన్నటువంటి వాళ్ళతో ఈ డేట్, జూన్ 4, 1998.

ఒక సంవత్సరం టైమ్ ఉంది. కావలసినంత స్థలం ఉంది. వ్యక్తులం ఉన్నాం. ప్రేమని మీరు అభివృద్ధి చేసుకోండి. ఋషులకి డబ్బు అక్కర్లేదు.

పాలరాతి భవనాలు నిర్మిస్తే, వాళ్ళు తెల్లబోయి చూస్తారు.

ఇక్కడున్న ఆ పర్ణకుటీరం కూడా వాళ్ళకి చాలా కాస్ట్లీ పర్ణకుటీరమే. ఉండలేరు వాళ్ళు అందులో. ఇంకా సింపుల్‌గా ఉండాలి వాళ్ళకి. ఆ ఏడుగుర్ని ఇక్కడ దింపుతామనే ఉద్దేశ్యంతోనే నేను ఆ రోజు కాకివాయి ఇంటర్నేషనల్ సెంటర్ అవుతుందని చెప్పాను.

కానీ, ఆ ఇంటర్నేషనల్ సెంటర్ చేసే బాధ్యత ట్రస్టు వాళ్ళ మీద చాలా ఎక్కువ ఉంటుంది. వాళ్ళలో వాళ్ళకే అవగాహన లేకపోతే, వాళ్ళలో వాళ్ళకే ప్రేమ లేకపోతే, వాళ్ళలో వాళ్ళే కలిసి ఉండలేకపోతే, వాళ్ళ ద్వారా నడుస్తోన్న సంస్థలు కలిసి ఉంటాయి అని నేను అనుకోను.

నేను కూడా నాకు తెలిసున్నంత వరకూ ఇంత స్పష్టంగా కార్యక్రమ వివరణ నేను ఎవరికీ ఇవ్వలేదు. కానీ ఇవాళ ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందంటే, కనీసం కార్యక్రమం యొక్క విశాలత్వం తెలిసి అయినా మీరు కొన్ని పనులు చెయ్యకుండా ఉంటారేమో అని, ఇది వరకు చేయని కొన్ని పనులు చేస్తారేమో అని ఆశించి.

ఆ గురువులు మీకు సద్బుద్ధి ఇచ్చుగాక అని ప్రార్థన చేస్తూ,

స్వామి